సిరిసిల్ల రూరల్: పెద్దూరులోని ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, ఆగయ్య, నాయకులు

సిరిసిల్ల టౌన్: సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ కూతురు వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల రూరల్: పాపయ్యపల్లెలో వధూవరులను ఆశీర్వదిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- తాడూరులో దగ్ధమైన తాటివనం పరిశీలన

తమను ఆదుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న తాడూరు గౌడ సంఘం నాయకులు, సభ్యులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్24: 'అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటా.. సహాయం అందిస్తానని గీత కార్మికులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ భరోసానిచ్చారు. తంగళ్లపల్లి మండలం తాడూరులో ప్రమాదవశాత్తూ దగ్ధమైన తాటి వనాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నా రు. తాటివనాన్ని అధికారులు పరిశీలించరా అని అడిగి తెలుసుకున్నారు. కాలిపోయిన చెట్లు కాపాడేలా ప్రయత్నిస్తామని, లేదంటే ఇదే స్థలంలో మరోతాటివనం ఏర్పాటు చేసుకునేలా కృషి చేస్తానని భరోసా కల్పించారు. అనంతరం తాడూరుల మే 1న జరిగే ఎల్లమ్మ సిద్ధోగానికి రావాలని కేటీఆర్‌కు గౌడ సంఘ సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు. ఇక్కడ ఎంపీపీ పడిగెల మానస, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీటీసీ ములిగే దుర్గప్రసాద్, సురభి నవీన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, పడిగెల రాజు, మీరాల బాస్కర్ యాదవ్, ఏసిరెడ్డి రాంరెడ్డి, గోట్ల ఐలయ్యయాదవ్, నక్క కొమురయ్య, బాల్ రెడ్డి,కొత్త సంతోష్‌గౌడ్, రంగు ప్రసాద్, గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

వివాహ వేడుకకు హాజరు

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 24: జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు మాజీ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. స్థానిక కే కన్వెన్షన్ హాల్‌లో సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ-అరుణ దంపతుల కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం సాయికృష్ణ కల్యాణ మండపంలో బీఆర్ఎస్ నేత బత్తుల రమేశ్ సోదరుడి కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఇక్కడ నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ జిందం కళ, నాయకులు బొల్లి రామ్మోహన్ పాల్గొన్నారు.

కార్యకర్తలతో సమీక్ష

జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అధ్యక్షతన ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి క్లస్టర్ కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఇక్కడ సెస్ డైరెక్టర్లు వర్ష కృష్ణహరి, మాడుగుల మల్లేశం, ఏఎంసీ మాజీ చైర్మన్లు కృష్ణారెడ్డి, కొండ రమేశ్, అందె సుభాష్, నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, ఆర్‌బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు ఎడ్ల లక్ష్మీరాజం, కుంబాల మల్లారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధోగం వేడుకల్లో రామన్న

తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లెలో నిర్వహించిన ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రామన్నకు గౌడ సంఘం నాయకులు ఘన స్వాగతం పలిరు. అదే విధంగా పాపయ్యపల్లెలో వివాహ వేడుకల్లో పాల్గొని నవ దంపతులను కేటీఆర్ ఆశీర్వదించారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులోని ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలకు మాజీ మంత్రి కేటీఆర్ హాజరై, ఆలయంలో పూజలు చేశారు. అనంతరం పెద్దూర్ మాజీ సర్పంచ్ ఆదిపెల్లి దేవాగౌడ్ నివాసానికి వెళ్లారు. తాడూరులో మే 1న జరిగే ఎల్లమ్మ సిద్ధోగానికి రావాలని కేటీఆర్‌కు గౌడ సంఘ సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అంటే నేతలు, యువత, పిల్లలకు ఎనలేని క్రేజ్. ఈ క్రమంలో బుధవారం తంగళ్లపల్లి మండలానికి వచ్చి ఆయనతో సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్‌యాదవ్, వైస్ చైర్మన్ నారాయణగౌడ్, నాయకులు వొజ్జల అగ్గిరాములు, ఆదిపెల్లి దేవాగౌడ్, ఎరవెల్లి వెంకటరమణరావు, విడుగురాళ్ల బాలరాజుగౌడ్, తమ్మటి జీవన్, దేవయ్య, షేక్ అలీ, గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ రేగులపాటి రామ్మోహన్ రావు గారికి తన తండ్రి కీ.శే. రేగులపాటి దామోదర్ రావు గారి మరణాంతరం క్రింది షెడ్యూల్ ప్రాపర్టీ సంక్రమించినది. వృత్తిరీత్యా నా క్లయింట్ అమెరికాలో పనిచేస్తున్నాడు, తను దేశంలో లేని సమయంలో కొందరు వ్యక్తులు క్రింది షెడ్యూల్ ప్రాపర్టీని అక్రమంగా వారిపై మార్చుకున్నారు, ఈ విషయం తెలిసిన నా క్లయింట్ సంబంధించిన వ్యక్తులపై సిరిసిల్ల ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో డిక్లరేషన్ సూట్ దావా O.S.No: 146 of 2024 నమోదు చేసినారు. కావున న్యాయవిచారణ జరుగు సమయంలో క్రింది తెలిపిన షెడ్యూల్ ప్రాపర్టీని అమ్మడం గాని కొనడం గాని జరిగినచో అక్రమంగా భావించబడును మరియు వారిపై తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోబడును.

షెడ్యూల్ ప్రాపర్టీ

ఓబులాపురం గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ లోని సర్వే నెంబర్ 266 మరియు 270 మొత్తం విస్తీర్ణం Ac: 1.17 గుంటలు మరియు 0.29 గుంటలు.

ఇట్లు: Sd/- BOOSA SHIVA CHANDRA
RECHERLA ANIL & KOREPU RAKESH
Advocates and Solicitors
R/o: H.No. 2-8-85/1, Mukarampura, Karimnagar Town and District. Ph: 9491995886..

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

'యూనిక్' బాధితులు ఫిర్యాదు చేయండి

తెలంగాణ చౌక్, ఏప్రిల్ 24: యూనిక్ ఎస్ఎంసీఎస్ అనే సంస్థ బాధితులు నేరుగా సంబంధిత పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు చేయాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. ఈ మేరకు డిపాజిట్‌దారులకు సకాలంలో డబ్బులు చెల్లించనందుకు ఆ సంస్థ ఏజెంట్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ బుధవారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌కు చెందిన దీకొండ సునీల్ యూనిక్ ఎస్ఎంసీఎస్ అనే సంస్థలో ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన జక్కు లక్ష్మీ దగ్గర నెలకు రూ.2వేల చొప్పున డిపాజిట్ 49నెలలు చెల్లిస్తే కాలపరిమితం అయిపోయి రెండేండ్ల తర్వాత అధిక మొత్తంలో అదనంగా డబ్బులు వస్తాయిని నమ్మబలికించారు. కాగా, అదే గ్రామానికి చెందిన పొన్నం సరితను కూడా ఏజెంట్‌గా పెట్టుకొని చుట్టుపక్కల గ్రామాలైన పోతిరెడ్డిపల్లి, అగ్రహారం గ్రామాల్లో సుమారు 800మందికిపై సభ్యులను మభ్యపెట్టి సంస్థలో చేర్పించారు. జక్కు లక్ష్మి తన కాల పరిమితి ముగియడంతో సంబంధిత ఏజెంట్‌ను కలువగా అతడు సిరిసిల్లలో బ్రాంచ్ ఆఫీస్‌ను సంప్రదించాలని చెప్పాడు. దీంతో మోసం చేసినందుకు గానూ ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఇలా మోసపోయిన వారు ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

నేత్రపర్వంగా గరుడోత్సవం

గంభీరావుపేట, ఏప్రిల్24: సీతారామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో స్వామివారు గరుడ సేవపై నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో శ్రీరామనవమి నుంచి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజున స్వామివారి గరుడసేవను పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. మహిళలు మంగళహారతులతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గోవిందనామ స్మరణతో స్వామివారి సేవను లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

రమణీయం.. రథోత్సవం

కోనరావుపేట, ఏప్రిల్ 24: మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయ ఆవరణలో జరుగుతున్న బ్రహోత్సవాల్లో భాగంగా రథోత్సవ ఘట్టం అత్యంత రమణీయంగా సాగింది. బుధవారం చైత్రపౌర్ణమి సందర్భంగా రాములగుట్ట భక్తజనంతో పులకించిపోయింది. పట్టువస్త్రాలతో ఉత్సవమూర్తులను రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన పల్లకీలో తీసుకువెళ్లి రథంపై ఉంచారు. అశేషంగా తరలివచ్చిన భక్త జనవహిని రథంపై ఉన్న స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన ఆలయం నుంచి గుంటి హనుమాన్ ఆలయం వరకు దీక్షాపరుల భజనలతో వైభవోపేతంగా రథోత్స ఘట్టాన్ని ముగించారు.

పనిచేసే నాయకుడు వినోద్‌కుమార్

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 24: ప్రజల కోసం పనిచేసే నాయకుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ పంపాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య కొనియాడారు. బుధవారం రాజన్నపేటలో మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్‌లో వినోద్‌కుమార్ ఉంటే జరిగే ప్రయోజనాలను వివరించారు. ఇక్కడ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్ రావు, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు నమిలికొండ శ్రీనివాస్, అందె సుభాష్, ముక్క శంకర్, శివారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, స్వామి, శంకర్, నర్సింహులు, తదితరులు ఉన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం..

- బాధిత కుటుంబాలకు వినోద్ భరోసా

చందుర్తి: బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న వినోద్, చల్మెడ

చందుర్తి/వేములవాడ రూరల్, ఏప్రిల్ 24: అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటామని బాధిత కుటుంబ సభ్యలకు కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ భరోసానిచ్చారు. చందుర్తి మండలం మూడపల్లి మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు జువ్వాడి అనిల్‌రావు తల్లి అంజలిదేవి ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బుధవారం వినోద్ పరామర్శించారు. ఇక్కడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, కేడీసీసీబీ డైరెక్టర్లు బండ నర్సయ్య, జలగం కిషన్‌రావు, మండలాధ్యక్షుడు మ్యకల ఎల్లయ్య, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు, నాయకులు సంటి బాబు రావు, చిలుక అంజిబాబు, వెంకన్న, వట్టిమల్ల రవి, లక్ష్మణ్ ఉన్నారు.

● వేములవాడ రూరల్ మండలం బాలరాజుపల్లిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగుల బాలయ్య మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరంహారావు పరామర్శించారు. వారి వెంట సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గొస్కుల రవి, ఏశ తిరుపతి, తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన రసమయి

ఇల్లంతకుంట, ఏప్రిల్ 24: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో బుధవారం జరిగిన వివాహ వేడుకకు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ రోండ్ల తిరుపతిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వేణురావు, నాయకులు శేఖర్, విప్లవ్, కేవీఎన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేయాలి

రుద్రంగి, ఏప్రిల్ 24: పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు తగిన న్యాయం చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన రుద్రంగి పోలీస్‌స్టేషన్ తనిఖీ చేశారు. కార్యాలయంలోని కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను త్వరగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతకు పోలీస్‌శాఖ ఎల్లవేళలా కృషి చేస్తున్నదన్నారు. ఏదైనా సమస్య ఉంటే 100 కు డయల్ చేస్తే నిమిషాల్లో పోలీసులు మీ దగ్గరకు చేరుకుంటారన్నారు. లోక్‌సభ ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వర్తించాలన్నారు.

క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల జిల్లాల సరిహద్దు చెక్‌పోస్టు వద్ద అప్రత్తమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సిబ్బందికి సూచించారు. తనిఖీ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతోపాటు వాహనాలు తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. డబ్బులు, మద్యం, ఇతర సామగ్రి తీసుకెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి కాల్ చేయాలన్నారు. ఆయన వెంట చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్, చెక్‌పోస్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

వేములవాడలో వాకర్స్‌తో బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్, చల్మెడ, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, నేతలు

ఓట్ల కోసమే..

ఒట్ల నాటకం

- కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల కుమ్మక్కు
- నాలుగు నెలల్లోనే సర్కారుపై ప్రజల్లో వ్యతిరేకత
- కాంగ్రెస్ బూటకపు హామీలను ప్రజల్లో ఎండగడతాం
- నదుల అనుసంధానంతో తెలంగాణ ఎడారే
- బండి సంజయ్ రాజన్న గుడికి ఐదు కొత్తలు తేలేదు
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బీ వినోద్ కుమార్
- వేములవాడలో మార్నింగ్‌వాక్, కూరగాయల మార్కెట్‌లో ప్రచారం

వేములవాడ: కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులకు కరపత్రాన్ని అందజేస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న కరీంనగర్ అభ్యర్థి వినోద్‌కుమార్

వేములవాడ, ఏప్రిల్ 24: పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకే సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల పేరిట ఒట్ల నాటకానికి తెరతీశాడని కరీంనగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అటకెక్కించి ఇప్పుడు కొత్త వాగ్దానాలు చేయడం విడ్డూరమన్నారు. ఆరు గ్యారెంటీల పేరిట అబద్ధాలు చెప్పిన ఆయన మాటలను ప్రజలు నమ్మబోరన్నారు. అస్తవ్యస్త నిర్ణయాలతో నాలుగు నెలల్లోనే సర్కారు ప్రజల్లో వ్యతిరేకతను మూటగట్టుకున్నదని చెప్పారు. బుధవారం వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావుతో కలిసి పట్టణంలో మార్నింగ్ వాక్ చేశారు. వాకర్స్‌తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం కూరగాయల మార్కెట్లో వ్యాపారులు, వినియోగదారులను ఓట్లు అభ్యర్థించారు. బైక్‌పై పట్టణవీధుల్లో కలియదిరిగి ముమ్మర ప్రచారం చేశారు. ఆయాచోట్ల వినోద్ మాట్లాడారు. అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ అధికారం చేపట్టిందని తీవ్రస్థాయిలో విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ముందర డిసెంబర్ 9నే రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని బీరాలు పలికిన సీఎం రేవంత్, ఇప్పుడు ఆగస్టు 15లోగా మాఫీ చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. రైతు భరోసా రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు, మహిళలకు ప్రతి నెలా రూ.2500, రూ.4వేల పింఛన్, వడ్లకు రూ. 500 బోనస్ తదితర హామీలను తుంగలో తొక్కిందని నిప్పులు చెరిగారు. బీజేపీ సర్కారు నదుల అనుసంధానం చేసి తమిళనాడుకు నీళ్లను తరలించే పన్నాగం పన్నుతున్నదని ఆరోపించారు. అయినా రాష్ట్ర సర్కారు నోరుమెదపడం లేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు కుమ్మక్కయి తనను ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఐదేండ్లు ఎంపీగా పదవి వెలగబెట్టిన బండి సంజయ్ వేములవాడ రాజన్న ఆలయానికి ఐదు కొత్తలు కూడా తేలేని అసమర్థుడని దుయ్యబట్టారు. అభివృద్ధికి నిధులు తీసుకురాలేని సంజయ్ ఇప్పుడు ప్రజలను ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతారని నిలదీశారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టెక్స్ టైల్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జడ్పీటీసీ మ్యాకల రవి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, జడ్పీ మాజీ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవరెడ్డి, కౌన్సిలర్లు గోలి మహేశ్, నిమ్మశెట్టి విజయ్, రామచందర్, జోగిని శంకర్, నాయకులు భాస్కర్ రావు, గజానందరావు, ఈర్లపల్లి రాజు, శ్రీకాంత్ గౌడ్, రాంబాబు, క్రాంతికుమార్, ప్రసాదరావు, కమలాకర్‌రెడ్డి, మల్లేశం, నరాల దేవేందర్, శ్రీకుమార్, గడ్డం హన్మాండ్లు, అంజత్ పాషా, ఆక్రమ్‌పాషా పాల్గొన్నారు.

రాజన్న ఆలయ ఉద్యోగులపై కొరడా

- 13మందిపై చర్యలు
- తాజాగా ఈవో ఉత్తర్వులు
- విధుల్లో నిర్లక్ష్యం, అవినీతే కారణం..

వేములవాడ, ఏప్రిల్24: విధుల్లో నిర్లక్ష్యం, అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలతో 13మంది రాజన్న ఆలయ ఉద్యోగులపై ఉన్నతాధికారులు కొరడా ఝుళిపించారు. గతంలో రాజన్న ఆలయాన్ని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేసి, ప్రభుత్వానికి ఇచ్చిన నివేదిక ఆధారంగా చర్యలకు ఉపక్రమించారు. ముగ్గురు ఏఈవోలు, నలుగురు పర్యవేక్షకులు, సీనియర్ అసిస్టెంట్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, నాయీబ్రాహ్మణుడిపై చర్యలు తీసుకుంటూ తాజాగా ఆలయ ఈవో ఉత్తర్వులు జారీచేశారు. అందులో విధుల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఏఈవోలకు ఏడాదిపాటు ఇంక్రిమెంట్ నిలిపివేశారు. లడ్డూ ప్రసాదం విభాగంలో పనిచేసిన పర్యవేక్షకుడు ₹1.88లక్షలు, అదే విభాగానికి చెందిన జూనియర్ అసిస్టెంట్ ₹80 వేలు ఆలయ ఖజానాలో 15రోజుల్లో జమ చేయాలని ఆదేశించడంతోపాటు ఎందుకు ఇంక్రిమెంట్ కట్ చేయరాదో..? సమాధానం ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇక గోదాంలో సరుకుల నిల్వలు వ్యత్యా సం ఉండగా, దాని విలువ అంచనా వేసి ₹21వేలు చెల్లించాలని సంబంధిత పర్యవేక్షకుడిని ఆదేశించడంతోపాటు ఇంక్రిమెంట్ ఎందుకు కట్ చేయరాదో చెప్పాలని నోటీసులు జారీ చేశారు. ఇక నందీశ్వర వసతి గదుల సముదాయంలో తనిఖీ సమయంలో అద్దె గదిని రెన్యువల్ చేయని కాంట్రాక్టు ఉద్యోగిపై చర్యలు తీసుకున్నారు. ఇదే విభాగానికి చెందిన పర్యవేక్షకులు, జూనియర్ అసిస్టెంట్ల విధుల నిర్లక్ష్యానికి గాను ఇద్దరికీ ఇంక్రిమెంట్ కట్ చేశారు. శానిటేషన్ రికార్డుల సక్రమంగా నిర్వహణ లేనందున సీనియర్ అసిస్టెంట్‌కు ఇంక్రిమెంట్ నిలిపివేశారు. ఇక భక్తుల తలనీలాలు సమర్పించుకునే సమయంలో అధికంగా డబ్బులు వసూలు చేసిన నాయీబ్రాహ్మణుడిని తొలగించాలని ఆదేశించారు. అందులో పర్యవేక్షకుడికి వార్నింగ్ మెమో జారీచేశారు. కోడె టికెట్ తీసుకున్న భక్తుడికి ఉచితంగా లడ్డూ ఇస్తూ వస్తుండగా, ఇందులో నూ అవకతవకలకు పాల్పడిన ఓ కాంట్రాక్ట్ ఉద్యోగిపై చర్యలు తీసుకున్నారు. ఇక కార్యనిర్వహణ అధికారి కూడా బాధ్యతలు విస్మరించారని గతంలో విజిలెన్స్ నివేదికలో పేర్కొనగా, సంబంధిత అధికారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకునే అవకాశమున్నది. విజిలెన్స్ తనిఖీలతో నిర్లక్ష్యపు సిబ్బంది పై వేటు పడుతుండగా ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది.

ఇంటర్ ఫలితాల్లో బాలికల సత్తా

తెలంగాణ చౌక్, ఏప్రిల్24: ఈ ఏడాది ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా బాలికలు సత్తాచాటి ముందంజలో నిలిచారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో బాలురుబాలికలు మొత్తం వరుసగా ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 57.79శాతం, 65.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. కాగా, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బాలురు 1331 మందికి గానూ 599మంది ఉత్తీర్ణత (45 శాతం), బాలికలు 2211 గానూ 1448మంది (65.9శాతం) ఉత్తీర్ణత సాధించగా మొత్తం 3542గానూ 2047 ఉత్తీర్ణతతో 57.79శాతం సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బాలురు 1,154 మందికి గానూ 599మంది ఉత్తీర్ణత (51.65శాతం) బాలికలు 2026కి గానూ 1,487మంది ఉత్తీర్ణత (73.4శాతం)తో ముందంజలో నిలిచారు. ద్వితీయ సంవత్సరం మొత్తం బాలబాలికలు 3,180 మందికి గానూ 2,083మంది ఉత్తీర్ణత సాధించగా 65.5శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రతిభ